www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
మంగళవారం 04.03.2025

## విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003

# సీఎం మార్పు ఖాయం
## బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి

- ముఖ్యమంత్రి మార్పునకే మీనాక్షి తెలంగాణకు
- డిసెంబర్ లూపే రేవంత్ స్థానం గల్లంతు
- పీఠంపై భట్టి, ఉత్తమ్, పొంగులేటి గురి
- మిషన్ ఛేంజ్ నటరాజన్ బాధ్యత
- మీడియా ప్రతినిధులతో ఏలేటి చిట్ చాట్



కలంజ్యోతి, హైదరాబాద్ : తెలంగాణలో అతి త్వరలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోతున్నదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. మిషన్ చేంజ్ టాస్క్‌పైనే మీనాక్షి నటరాజన్ తెలంగాణకు ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ గా వచ్చారని అన్నారు. డిసెంబర్ నెలలోపే ముఖ్యమంత్రిని మార్చేందుకు మీనాక్షి రంగం సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే సీఎం పీఠంపై భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కన్నేశారని తెలిపారు. వనపర్తి సభలో ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఇంకా పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పారు. ఆడబిడ్డల ఆశీర్వాదం కంటే.. ఢిల్లీ నుంచి వచ్చిన ఆడబిడ్డ ఆశీర్వాదం ఆయనకు ముఖ్యమని ముఖ్యమంత్రి గుర్తించాలని హితవు పలికారు. కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా గాడి తప్పిందని, మంత్రుల తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నదని ఆరోపించారు. ఒక్క మంత్రి కూడా సీఎంను లెక్కచేయడం లేదన్నారు. మంత్రుల పని తీరులోనూ చాలా మార్పులు వచ్చాయని అన్నారు. మంత్రుల వైఖరిపై సీఎం రేవంత్ అసహనానికి గురవుతున్నారని తెలిపారు. ఎవరికీ శాఖల మీద అవగాహన లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు.. మహిళలకు రూ.2500, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు ఇలా అనేక పథకాలను గంగలో కలిపారన్నారు. రైతులను కూడా వేధిస్తున్నారని అన్నారు.
రేవంత్ రెడ్డిని గద్దె దింపేందుకే మంత్రులు కావాలనే పని చేయడం లేదన్నారు. కాంగ్రెస్ లో ఏం జరిగేది ఎవరికీ తెలియదన్నారు.




- రాబోయే 10 రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉంటూ నీటి సరఫరా పర్యవేక్షించాలి
- ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా లోటు రాకుండా చర్యలు
- రిజర్వాయర్ ల నుండి విడుదల చేసే నీటిని సమర్థవంతంగా వినియోగించాలి

2లో

## యాసంగికి సాగు నీరివ్వాలి
రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

## మెడికల్ కాలేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి
మంత్రి దామోదర రాజనర్సింహా

3లో



కలంజ్యోతి
మంగళవారం 04.03.2025



## గల్ఫ్ అమరుల సంస్మరణ సభకు సన్నాహాలు

### గల్ఫ్ మృతుల కుటుంబాలతో సీఎం రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనం

**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** గల్ఫ్ దేశాలలో మరణించిన కార్మికుల కుటుంబాలతో హైదరాబాద్, ప్రజాభవన్ లో త్వరలో 'గల్ఫ్ అమరుల సంస్మరణ సభ' ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొని వారికి భరోసా ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు స్పందించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి 94 మంది గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.4 కోట్ల 70 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా సొమ్ము వారి ఖాతాలకు ఈనెల ఒకటిన జమ చేయించారని అనిల్ ఈరవత్రి తెలిపారు. గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో, క్షేమంగా మాతృభూమికి తిరిగి రావాలని కాంగ్రేస్ ప్రభుత్వం ఆశిస్తున్నది. కానీ... దురదృష్టవశాత్తు గల్ఫ్ దేశాలలో అకాల మరణం చెందిన మన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన తెలిపారు. భారత దేశ సరిహద్దులు దాటి ఎడారి దేశాలలో పనిచేస్తూ మృతి చెందిన కార్మికులు సైనికుల లాంటి వారని, విదేశీ మారక ద్రవ్యం పంపిస్తూ ఆర్థిక జవాన్లుగా సేవలందించిన వారిని 'గల్ఫ్ అమరులు'గా స్మరించుకొని వారిని గౌరవించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ 'గల్ఫ్ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అనిల్ ఈరవత్రి తెలిపారు.



## శ్రీనివాస్‌రెడ్డికి సన్మానం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని వేల్జీపూర్ గ్రామానికి చెందిన కంకణాల శ్రీనివాస్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ ఉటుకూరి వెంకట రమణారెడ్డి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు చిట్టి కిషన్ రెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడ్డం రవీందర్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# యాసంగికి సాగు నీరివ్వాలి





### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

**కలంజ్యోతి, జగిత్యాల :**
చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగు నీరు సరఫరా అందెలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం యాసంగి సాగు నీటి సరఫరా , నీటి పారుదల శాఖ పని తీరు, సంక్షేమ హాస్టళ్లు, సింగిల్ న్యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రణ, పై జిల్లా కలెక్టర్ లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆయా శాఖ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. యాసంగి పంట సంరక్షణకు రాబోయే పది రోజులు చాలా కీలకమని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ సాగు నీరు, విద్యుత్తు సరఫరా అవసరమైన మేర పొలాలకు చేరేలా చూడాలని, వ్యవసాయ శాఖకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని సిఎస్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. భారీ నీటి పారుదల శాఖ పరిధిలోని రిజర్వాయర్లలో అవసరమైన మేర సాగునీరు అందుబాటులో ఉందని, పంటలకు సమృద్ధిగా నీరు విడుదల చేయడం జరుగుతుందని, విడుదల చేసిన నీరు చివరి ఆయకట్టు వరకు చేరేలా అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయాలని అన్నారు. యాసంగి లో 77 లక్షల ఎకరాలలో సాగు జరుగుతోందని, ముఖ్యంగా వరి పంట 54.82 లక్షల ఎకరాల సాగు జరిగిందని, గత సంవత్సరం కంటే 2 లక్షల 70 వేల ఎకరాలు వరి, లక్ష ఎకరాల మొక్కజొన్న పంట అధికంగా పండుతుందని అన్నారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు రాక పోవడం, భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల కొంత మేరకు రైతులు ఇబ్బందులకు గురి కావడం గమనించామని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎస్సారెస్పీ, ఎస్సారెస్పీ స్టేజి 2, నాగార్జున సాగర్, ఏఎంఆర్ లిఫ్ట్ , కల్వకుర్తి , ఇతర ప్రాజెక్టుల కింద నిర్దేశిత పంట పొలాలకు సాగునీరు అందాలని సీఎస్ తెలిపారు. రాబోయే 10 రోజుల్లో క్షేత్రస్థాయి నుంచి వచ్చే డిమాండ్ అనుగుణంగా సాగునీరు విడుదల చేస్తూ రైతుల పొలాలు ఎండిపోకుండా కాపాడాలని సిఎస్ ఆదేశించారు. ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఎక్కడ లోటు రాకుండా చూసుకోవాలని సీఎస్ డిస్కం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఉన్న పీక్ డిమాండ్ కు మరో 10 నుంచి 15 శాతం పెరిగినా తట్టుకునెలా విద్యుత్ వ్యవస్థ సన్నద్ధంగా ఉండాలని సీఎస్ పేర్కొన్నారు. సాగు నీరు సరఫరా, పంటల పరిస్థితుల పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా సాగు నీటి సరఫరా అవుతుందని భరోసా కల్పించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని అన్నారు. రాబోయే 10 రోజులపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఫీల్డ్ లెవెల్ లో రైతులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని అన్నారు. సాగు నీరు ఇబ్బందులు ఏర్పడే జిల్లాలలో మండలాల వారీగా తహసిల్దార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్, వ్యవసాయ అధికారితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా పర్యటించాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్, అదనపు కలెక్టర్ ల తనిఖీ తర్వాత పరిస్థితుల లో మార్పులు వచ్చాయని, పిల్లలకు అందించే ఆహార నాణ్యత పెరిగిందని, కామన్ మెన్యూ డైట్ పక్కాగా అమలు అవుతుందని అన్నారు. సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం సంబంధించి ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చర్యలు తీసుకోవాలని సీఎస్ తెలిపారు.




### విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జిల్లాలోని అన్ని రెసిడెన్సి హాస్టల్లోని విద్యార్థుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ అలాగే ఇతర శాఖల జిల్లా అధికారులతో కమిటీ వేసి నిత్యం తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ అలాగే ఇతర విద్యాలయాలను నిత్యం ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రెసిడెన్షియల్ హాస్టల్లో ఎలాంటి ఇబ్బంది లేవని స్పష్టం చేశారు. విద్యుత్ కోతలు లేవని, నీటి సరఫరా లో ఇబ్బందులు లేవని వివరించారు. జిల్లాలో గతేడాది రబీ సీజన్లో 3,85,856 ఎకరాల్లో పంటలు సాగు చేశారని, ఈ ఏడాది రబీ సీజన్లో 3,44,124 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రం, ఉద్యానవన శాఖ అధికారి, సెస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# మెడికల్ కాలేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి

## మంత్రి దామోదర రాజనర్సింహ



**కలంజ్యోతి, జగిత్యాల :** హైదరాబాద్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన మెడికల్ కాలేజీల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఫేస్1 లో మంజూరైన జగిత్యాల మెడికల్ కాలేజీ ఆసుపత్రితో పాటు రాష్ట్రంలో ఇతర కాలేజీల పనుల పురోగతి ఏ దశలో ఉందని అధికారులను సమీక్ష సమావేశంలో అడిగి మంత్రి దామోదర రాజనర్సింహ తెలుసుకున్నారు. జగిత్యాల ఆస్పత్రిలో 650 పడకల గాను 330 పడకల ఆసుపత్రి గా ఉందని, మిగిలిన 320 పడకల ఆసుపత్రి పనుల కోసం ప్రభుత్వం గత నవంబర్ 29 న జీవో జారీ చేసిన పనుల నిమిత్తం టెండర్లు పిలవాలని, నూతన ఆసుపత్రి పనులు చేపట్టాలని టీజీఎంఐడీసీ ఎండీ, సీఈ మంత్రి ఆదేశించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్మాణ పనులు పూర్తయిన మెడికల్ కాలేజి పనులకు బిల్లుల చెల్లింపుల విషయంలో కొంత ఆలస్యం ఉన్న అట్టి బిల్లులను చెల్లించడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థులకు వసతి గృహం, హాస్టల్, తరగతి గదుల పనులు త్వరితగతిన పూర్తి కావడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులను చాలా ఉపయోగంగా ఉంటుందని మంత్రి దామోదర రాజనర్సింహని కోరగా స్పందించిన మంత్రి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా సంబందిత అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అలాగే జిల్లా కేంద్రంలో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ కి అవసరమైన సామాగ్రి, ప్రారంభోత్సవం విషయం పై కూడా మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టినా టీజీఎంఐడీసీ ఎండీ, ఆర్ అండ్ బీ సీఈ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులకు గోపాల్‌నాయక్ ఆశీర్వాదం




**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం భీమ్లా తండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ భద్రుపద్మ దంపతుల కుమారుడు దేవేందర్ సునీత వివాహ రిసెప్షన్ వేడుకకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట భూక్య సురేష్, బాదావత్ వీరు, కలనాయక్ తండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్, భీమనాయక్, రవి, శ్రీను, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్యకు బోనాలు



**కలంజ్యోతి, గీసుగొండ :** ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని గౌడ సంఘం కులదైవమైన కంఠమహేశ్వర స్వామికి సోమవారం బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు బోడిగే శోభన్ బాబు, బొడిగే సదానందం, భీమగాని రామచందర్, భీమగానీ యాదగిరి, గౌసుగొండ జంగయ్య, భీమగాని రాజు, బండి రాజు, కుల సంఘం యూత్ నాయకులు పాల్గొన్నారు.



## వధూవరులకు ఆశీర్వాదం

**కలంజ్యోతి, గీసుగొండ :** మండలంలోని మనుగొండ గ్రామానికి చెందిన రమాదేవి సురేంద్రచారి దంపతుల తృతీయ కుమారుడి వివాహ రిసెప్షన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి పంపించిన కానుకను అందజేశారు. కార్యక్రమంలో కందికొండ రాజ్ కుమార్, గాడుదుల బొంద్యాలు, మర్రి చిన్న ఎల్లయ్య, ఏంబాడి పరమేష్, మాజీ సర్పంచ్ కనకయ్య, సులిగె సుధాకర్, తుప్పరి రవికృష్ణ, తోట కమలాకర్, పేర్ల రాజాలు, కాయిత అశోక్, ఓదెల రాజ మధు, తుప్పరి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని గాలిపల్లి గ్రామంలో ఉన్న బీసీ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్లో ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గాలిపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 41 మంది విద్యార్థులను పరీక్షించారు. అనంతరం విద్యార్థులకు ఐరన్ మందులు అందజేశారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత శుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారి జీవనజ్యోతి సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్, ఏఎన్ఎం కవిత, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతుల రిలే నిరాహార దీక్ష

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** మండలంలోని రంగనాయక సాగర్ ప్రాజెక్టు నుంచి ఎల్ఎం సిక్స్ కెనాల్ దాచారం శివారు చిన్న లింగాపురం శివారు వరకు మధ్యలో ఒక కిలో మీటర్ మేర ఆగిపోయిన పనులు ప్రారంభించాలని కోరుతూ పరివాహక ప్రభావిత గ్రామాల రైతులు సోమవారం రిలే నిరాహార దీక్షలకు కూర్చున్నారు. ఆగిపోయిన పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.




## విశ్వమ్స్ ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నేషనల్ లెవెల్ స్పెల్లింగ్ కంపిటిషేన్

**కలంజ్యోతి, రాజన్న సిరిసిల్ల :** హైదరాబాద్ లో జరిగిన నేషనల్ లెవెల్ స్పెల్లింగ్ బీ కాంపిటీషన్ లో ఖమ్మం జిల్లాకు చెందిన ఎ. సాయిశ్రేష్ఠ, 7వ తరగతి విద్యార్థిని కేటగిరీ 3 విభాగంలో 7,8 మరియు 9 తరగతుల విద్యార్థుల మధ్య నిర్వహించిన పోటీలో ఛాంపియన్షిప్(ప్రథమ స్థానం )ను కైవసం చేసుకుంది. విజేతకు నిసా వైస్ ప్రెసిడెంట్ కొలసాని తులసి కృష్ణ ప్రసాద్ చేతులమీదుగా , విశ్వమ్స్ ఎడ్యుటెక్ వారు ట్రోఫీ, సర్టిఫికెట్, రూ.5000/ నగదు బహుమతి అందించారు.ఈ పోటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ (నాందేడ్ జోన్ ),రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. సాయిశ్రేష్ఠ 9వ తరగతి విద్యార్థినిపై టైబ్రేకర్ రౌండ్లో తక్కువ సమయంలో పదాల స్పెల్లింగ్స్ చెప్పి విజయాన్ని సాధించడం చాలా ఆనందాన్నిచ్చింది అని శ్రేష్ఠకు శిక్షణ ఇచ్చిన మెంటర్ తేరాల. సాధన (సారంగదరియా టీచర్) తెలిపారు. శ్రేష్ఠ తల్లిదండ్రులు సాధన టీచర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. సాయి శ్రేష్ఠను, సాధన టీచరను క్రియేటివ్ స్కూల్ యాజమాన్యం. ఉపాధ్యాయులు అభినందించారు.



## మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆరంభం

**కలంజ్యోతి, గీసుగొండ :** మండలంలోని కొమ్మాల గ్రామంలో గల అపెక్స్ ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. అల్లం బాలకిశోర్ రెడ్డి ఆర్థిక సహకారంతో టోర్నమెంట్ నిర్వహిస్తుండగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం మార్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ట్రోఫీలను ఆవిష్కరించి, అనంతరం మాట్లాడారు. క్రీడలు ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. టీమ్ వర్క్‌ను పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు హలావత్ భద్రు, బదావత్ నరసింహ, వివేక్ చౌదరి పాల్గొన్నారు. అలాగే రవీందర్, కనకయ్య, ఉదయ్ పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన జట్లు పోటీపడుతుండగా క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది.






## ఆయన డ్యాన్స్‌కి ఫిదా

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మెగాస్టార్ చిరంజీవిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను చిన్నప్పుడు చిరు డ్యాన్స్ చూసి ఫిదా అయ్యి, డ్యాన్సర్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దీంతో ఇప్పుడు ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాయి పల్లవి మాట్లాడుతూ... 'నేను చిన్నప్పుడు చిరంజీవి నటించిన 'ముఠామేస్త్రి' సినిమా తెగ చూసేదాన్ని. ఆయన డ్యాన్స్‌కి ఫిదా అయ్యాను. ఆ తర్వాత డ్యాన్సర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. అలా డ్యాన్స్‌పై ఆసక్తితో వివిధ షోలలో పాల్గొన్నాను. ఒక ఈవెంట్‌లో చిరుతో డ్యాన్స్ చేయడం నాకు జీవితాంతం మరిచిపోలేని జ్ఞాపకం' అని సాయి పల్లవి చెప్పకొచ్చారు. కాగా, ఇటీవల తెలుగులో 'తండేల్' మూవీతో ఆమె సూపర్ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. 'ఫిదా' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సాయి పల్లవి... 'ఎంసీఏ', 'లవ్‌స్టోరీ', 'శ్యామ్‌సింగరాయ్'వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్ సరసన 'రామాయణ' మూవీలో సీతగా నటిస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో వాణినికేతన్ విద్యార్థుల ప్రతిభ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ ఓపెన్ కరాటే పోటీలలో వాణినికేతన్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి సందర్భంగా కరీంనగర్ లోని రంగినేని గార్డెన్స్ లో పోటీలు జరిగాయి. పోటీలలో ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణినికేతన్ పాఠశాలకు చెందిన చెలిమిల్ల రక్షిత, ఏనుగుల సుశాంత్, చొప్పరి విగ్నేష్, సుధాగోని పెద్దోళ్ల గణేష్ లు గోల్డ్ మెడల్స్ సాధించారు. సావన పెల్లి ప్రహల్య సిల్వర్ మెడల్, చొప్పరి హర్షిత, నల్గొండ అక్షరలు కాంస్య పతకాలు సాధించారు. పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్ లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

